నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం
26 సెప్టెంబరు
2024
పేజీలు 8
గుంటూరు పల్నాడు



# పక్కా దగా..!

- జోరుగా సాగుతున్న జీరో వ్యాపారం
- చోరీ నగలు కొనుగోలు చేస్తున్న వైనం
- పసిడి వ్యాపారంలో మాయాజాలం
- తూకంలోనూ చేతివాటం

బంగారు నగలు తయారీలో వర్తకుల దోపిడీ మూడు పూలు ఆరు కాయల చందంగా తరుగు దగ్గర నుంచి మజూరి వరకు బంగారు వ్యాపారులు వినియోగదారులను ఎడాపెడాదోచేస్తున్నారు. నగల తయారీలో రాగి, వెండి ఎక్కువగా కలిపి బంగారం రేటు వసూలు చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో నగల తయారీలో మాసాలు జరుగుతున్న తనిఖీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. జువెలరీ షాపుల యాజమాన్యం అనుసరిస్తున్న అక్రమ వ్యాపారం వల్ల ప్రభుత్వ ఆదాయానికి రూ.. కోట్లలో గండిపడుతోంది. కొంతమంది వ్యాపారులు అక్కడక్కడ దొంగ బంగారాన్ని కూడా కొనుగోలు చేసి దాన్ని కరిగించి రూపురేఖలు మార్చి విక్రయించి సొమ్ము చేసుకుంటున్న ఘనులు కూడా ఉన్నారు. అక్రమార్కుల వల్ల పసిడి జీరో వ్యాపారం లోకి వెళ్ళిపోయింది. హాల్ మార్క్ నిర్ణయించే బి ఎస్ ఐ స్టాండర్డ్ బంగారం తనిఖీ కేంద్రం కూడా సక్రమంగా పనిచేయకపోవడంతో అక్రమార్కుడు ఇస్తారాజ్యంగా చెల రేగిపోతున్నారు.. మెరుగు పేరుతో బంగారాన్ని బాగా కరగదీసి ఎగరేసుకుపోతున్నారు. అలా కరగదీసిన బంగారు 70 శాతం పసిడి, మిగిలింది కల్తీ ఉంటున్నట్లు తెలుస్తోంది. దీంతో నమ్మకం, నకిలీ ఒకటిగా మారాయనే విమర్శ వినవస్తోంది..



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** వినియోగదారుని నమ్మకంపైనే అధారపడి నడిచే బంగారం నగల తయారీ, విక్రయాల్లో కల్తీ రాజ్యమేలుతుంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక పట్టణాల్లో నాణ్యతలేని బంగారం,కాకి బంగారం విక్రయాలతో, కొనుగోళ్లతో

మిగతా 3లో..

# తిరుమలకు వైఎస్ జగన్ పయనం..





**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో, నేటి దినపత్రిక సూర్య :** తిరుపతి లడ్డూ వ్యవహారం ఏపీ రాజకీయాలను కుదిపేస్తోంది. క్రమక్రమంగా పార్టీలన్నీ దీక్షలు, గుడుల బాట పడుతున్నాయి. వైసీపీ ప్రభుత్వం హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారంటూ ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు, టీడీపీ కూటమి నేతలు ఓ వైపు ఆరోపిస్తున్నారు. మరోవైపు వైసీపీ మాత్రం.. తమ హయాంలో ఎలాంటి తప్పూ జరగలేదని చెప్తోంది. టీటీడీ ముందు నుంచి అనుసరిస్తున్న నెయ్యి నాణ్యత నిర్ధారణ పరీక్షల విధానాన్ని కొనసాగించినట్లు చెప్తోంది. పరీక్షల్లో ఫెయిల్ అయిన నెయ్యి ట్యాంకర్లను సైతం 18 సార్లు వెనక్కి పంపామని.. ఆ పార్టీ వాదన. ఇదిలా ఉన్న సమయంలోనే తప్పును క్షమించు స్వామీ అంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. అటు కూటమి నేతలు సైతం ఆలయాలను సందర్శిస్తూ, సంప్రోక్షణ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే అధికార కూటమి నుంచి వస్తున్న విమర్శలు, ఆరోపణలకు దీటుగా బదులిస్తున్న వైసీపీ.. మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాలలో పూజలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు వైసీపీ అధినేత

మిగతా 3లో..

# విజన్ 2047 గురించి ప్రజలకు తెలియాలి

## నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు (కార్పొరేషన్) :** రాష్ట్ర ప్రజల అభివృద్దీ, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు దార్శనికతతో స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ ప్రజల భాగస్వామ్యం, అభిప్రాయాలతో రూపొందుతుందని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ అవగాహన కార్యక్రమంలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని బుడంపాడు, పాత గుంటూరులో జరిగిన వార్డ్ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజల సమగ్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని, గత 100 రోజుల పాలనపై ప్రజలు ఎంతో మద్దతు తెలుపుతున్నారన్నారు. పెన్షన్ ల పెంపు, అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం నామమాత్రపు ధరకు అందించడం పై ప్రశంసలు వస్తున్నాయన్నారు. మెగా డిఎస్సీ ద్వారా నిరుద్యోగ నివారణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆచరణలో నిరూపితం అవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ 2047నాటికి ఏ విధంగా అభివృద్ధి చెందాలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడానికే వార్డ్ సభలు జరుపుతున్నామని తెలిపారు. విద్యా, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు ఏ విధంగా అభివృద్ధి చెందాలో క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా వచ్చే అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలు తెలియ చేయాలన్నారు. కోడ్ స్కాన్ చేయడంపై సచివాలయ కార్యదర్శులు ప్రజలకు సహాయపడతారని పేర్కొన్నారు. ఇప్పటికే నగరంలో వార్డ్ సచివాలయాల వారీగా 100 రోజుల పాలన ఫలితాలను ప్రజలకు తెలియచేశామన్నారు. బుడంపాడు లోని అంతర్గత రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, పీకలవాగు గండ్ల పై సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించామని తెలిపారు. ప్రత్తిపాడు ఎంఎల్ఏ రామాంజనేయులు మాట్లాడుతూ భావి తరాలకు

మిగతా 3లో..




## మద్యం సేవించిఆటోలు నడుపు రాదు



### ట్రాఫిక్ డిఎస్పి రమేష్ ఆదేశాలు

**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ నిబంధనల పై ఈస్టట్రాఫిక్ సీఐ ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రాంగాణంలో అవగాహన కార్యక్రమం ఈస్ట్.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు ట్రాఫిక్ DSP M.రమేష్ హాజరాయ్యారురమేష్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు రికార్డులు కచ్చితంగా ఉంచుకోవాలని,ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, మద్యం సేవించి ఆటోలు నడపరాదని, ప్రయాణికుల పట్ల మహిళల పట్ల వృద్ధుల పట్ల గౌరవ మర్యాదలతో ఉండవలెనని పలు విధాలైన సూచనలు తెలియపరిచినారు. అదే విధంగా సిఐ మాట్లాడుతూ ఆటో డ్రైవింగ్ అనేది ఒక గౌరవప్రదమైన వృత్తి అని,అది నిన్ను నీ కుటుంబాన్ని పోషిస్తుందనే విషయం మరవకూడదని,ఆర్టీసీ బస్టాండ్ ఏరియాల్లో, ఫ్లవర్ మార్కెట్, రైల్వే స్టేషన్ మరియు ముఖ్యమైన కూడలిలో ఆటోలను రోడ్లపై ఎట్టి పరిస్థితిలో నిలుపు రాదని, ట్రాఫిక్ రూల్స్ ని అతిక్రమించి ప్రజలకు అసౌకర్యం కలిగించరాదని స్పష్టం చేశారు. అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడైనా జరుగుతున్నాయని మీకు సమాచారం అందిన వెంటనే పోలీసు వారికి తెలియపరచాలని కోరారు. ఆటొ డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. వెస్ట్ ట్రాఫిక్ సిఐ సింగయ్య, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాల కార్మిక వైతిరేక ర్యాలీ



**దుగ్గిరాల మేజర్ న్యూస్:** దుగ్గిరాల మేజర్ న్యూస్ బాలలందరూ పాఠశాలలో విద్యను అభ్యసించాలని ఎవరు ప్రమాద కరమైన పనులయందు పనిచేయరాదని కార్మిక శాఖ అధికారి బిఎం సుభాని అన్నారు దుగ్గిరాల మండలాన్ని బాల కార్మిక రహిత మండలం గా ప్రకటించడంతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు బుధవారం దుగ్గిరాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులతో బాల కార్మిక వ్యతిరేక ర్యాలీని నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి కే శ్రీనివాసరావు దుగ్గిరాల తహసిల్దార్ సునీత పంచాయితీ సెక్రటరీ శరత్ శరత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి బాలసుందరం జిల్లా కోఆర్డినేటర్ కె సమీర్ కుమార్ సిబ్బంది విద్యార్థులు ర్యాలీలో పాల్గొనగా. గ్రామంలోనీ పోలీస్ స్టేషన్ మీదగా శివాలయం వరకు ర్యాలీ కొనసాగింది.

## నిరుపేద గిరిజనులకు నిత్యావసరాల పంపిణీ



**తెనాలి రూరల్ న్యూస్ :** చినుకు పడితే నిరాశ్రయుల జీవితాలు ఛిద్రమౌతున్నాయని ట్రైబల్స్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రావూరి అంజలి ఆవేదన వ్యక్తం చేశారు. గతరెండు వారలుగా ఎడతెరుపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు తిండిలేక, ఉండటానికి వసతిలేక సాయంకోసం ఎదురుచూస్తున్నారని ఆమె పేర్కొన్నారు .ఈసందర్భంగా రూరల్ మండలం కొలకలూరు గ్రామంలోని కాలువకట్టలపై నిరాశ్రయులుగా జీవిస్తున్న నిరుపేద గిరిజనులకు ట్రైబల్స్ ఛారిటబుల్ ట్రస్ట్ తరపున బాధితులకు బుధవారం ఆమె నిత్యావసరాలను పంపిణిచేశారు. అనంతరం రైల్వే స్టేషన్ సమీపంలో భారీ వర్షాల కారణంగా తలదాచుకున్న సంచార కుటుంబాలకు దుప్పట్లు, నిద్రించడానికి చాపలను అందజేసినట్లుగా అంజలి తెలిపారు.పంపిణి కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ రావూరి సురేష్ బాబు, వాలంటరీలు ఇంటూరి విజయభాస్కర్, బందెల పుల్లయ్య పాల్గొన్నారు.

## విజ్ఞాన్ ఆధ్వర్యంలో గృహ సామాగ్రి పంపిణీ..



**గుంటూరు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వద్ద మూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో తాడేపల్లి లోని వరద బాధితులకు రూ.5 లక్షల విలువగల గృహ సామాగ్రి పంపిణీ చేశామని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ. నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పాల్గొని గృహ సామాగ్రితో కూడిన బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ ఇటీవల వరద ప్రాంతాల్లో ముంపుకు గురైన తాడేపల్లి మండలంలోని నులకపేట సమీప ప్రాంతాల్లోని 500 కుటుంబాలకు గృహ సామాగ్రి పంపిణీ చేశామన్నారు. ఈ గృహ సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని నులకపేట ప్రాంతంలోని చైతన్య తపోవన్ శ్రేయో కళ్యాణ మండపంలో నిర్వహించామన్నారు. ఈ గృహ సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో యూనివర్సిటీకి చెందిన 300 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారని తెలియజేశారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, ఆధిపతులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్.వి.ఆర్‌లో ముగిసిన ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలు

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ప్రతి విద్యార్థికి విద్యతో పాటుగా సామాజిక సేవాదృక్పథం అవసరమని కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. యెన్ ఎస్ ఎస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ విభాగాల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని ఎన్ ఎస్ ఎస్ విభాగాల్లో గల 800 మంది విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచనం, చిత్రలేఖనం, దేశభక్తి గీతాలాపనం, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను, సర్టిఫికెట్లను అందజేశారు. అదేవిధంగా యెన్ ఎస్ ఎస్ ద్వారా నిర్వహించిన పలు క్యాంపులలో ఉత్సాహకత కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ,ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్




ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల యెన్ ఎస్ ఎస్ విభావాల కో–ఆర్డినేటర్స్ డా: మద్దినేని సుధాకర్, డా.కె. ఉపేంద్ర చౌదరి, డా.డి. కొండలరావు, డా.ఎమ్.అనిత, డా.పద్మిని వల్లి, డా.ఈ. నాగేశ్వర రావు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు..



**గుంటూరు, మేజర్ న్యూస్ :** బీజేపీ జిల్లా సభ్యత్వ ప్రముఖ పాలపాటి రవికుమార్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 109 వ జయంతి వేడుకలు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం మూడో మండలంలోని 138వ పోలింగ్ బూత్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాలపాటి రవికుమార్ మాట్లాడుతూ దేశ సేవనే జీవిత పరమావధిగా, ఏకాత్మతా మానవతా వాదాన్ని ప్రతిపాదించి, కార్యకర్తల మనోహృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి శ్రీ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ అని ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి, నరసరావుపేట జిల్లా ఇన్చార్జి కొక్కెర శ్రీనివాస్ మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఏకాత్మతా మానవతా వాదాన్ని ప్రతి పాదించిన మహనీయుడు అని దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని దేశ సంస్కృతి ఆధారంగా పాలనా విధానాలను ఆయన ప్రతిపాదించారన్నారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ భావజాలాన్ని బిజెపి పుణికి పుచ్చుకుందని అందువల్ల అంత్యోదయ సిద్ధాంతం ఆధారంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నారని తెలియజేసారు. నాలుగో మండల అధ్యక్షుడు ఆవుల వెంకటేశ్వరరావు మండల నాయకులు హేమంత్ సోలంకి, సాంబశివరావు, రాష్ట్ర మీడియా కో కన్వీనర్ వెలగలేటి గంగాధర్, ఈమని మాధవరెడ్డి, ఉయ్యాల శ్యాంవరప్రసాద్, రోశయ్య, బాల రంగయ్య, సుబ్బలక్ష్మి, పెద్దింటి కృష్ణ చైతన్య, మందలపు సురేష్, కన్నెగంటి శ్రీనివాస్, రాము, సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పంటలు నీట మునిగి తీవ్ర నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని కోరుతూ బుధవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దుగ్గిరాల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. నష్టపోయిన రైతులకు వరి పంటకు ఎకరాకు 25 వేల రూపాయలు అరటి, కంద, పసుపు, వాణిజ్య ఉద్యాన పంటలకు లక్ష రూపాయలు ,అన్నదాత సుఖీభవ కింద 20,000 వేలరూపాయలు తక్షణమే అందజేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దారు సునీతకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో పాల్గొన్ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆగస్టులో కురిసిన భారీ వర్షాల వలన దుగ్గిరాల మండలంలోని గ్రామాల్లో రైతాంగం తీవ్రంగా నష్టపో యారన్నారు. రైతు సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్న శివశంకర్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జెట్టి. బాలరాజు, వై. బ్రహ్మేశ్వరరావు ఎం. నాగమల్లేశ్వరరావు, ఎన్ .యోగేశ్వరరావు, ఏ. పాములు, జి .శ్రీనివాసరావు, వై. వాసు ,ఏ. శేషగిరి ,,రవీంద్రబాబు సర్వేశ్వరరావు ,వెంకయ్య ,రైతులు పాల్గొన్నారు.

## మహిళామండలి భవనాన్ని ప్రభుత్వానికి అప్పగించిన వైద్యురాలు



**తెనాలి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల మరియు వినియోగ దారుల వ్యవహారాల శాఖమాత్యులు, నాదెండ్ల మనోహర్ సమక్షంలో, బుధవారం ఉదయం డా. ముద్దన కస్తూరిబాయి మహిళా మండలి వారికి చెందిన, కొత్తపేటలోని మహిళా మండలి బిల్డింగ్ ను రాష్ట్ర ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేసి అధికారికంగా అందజేశారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ,పట్టణంలో పేరొందిన దంత వైద్యురాలైన మద్దన కస్తూరిబాయి గత కొన్ని సంవత్సరాలు గా మహిళామండలిని తన సొంత భవనంలో నిర్వహిస్తున్నారని, నేడు ఆ భవనాన్ని ప్రభుత్వానికి ఉచితం గా రాసివ్వటం ఆమె ధాత్రుత్వానికి నిదర్శనమన్నారు. జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ సంజనా సిన్హా,మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న,తహసిల్దార్ కే.వి గోపలకృష్ణ,మరియు సంబంధిత పాల్గొన్నారు.

## పండిత్ దీనదయాళ్ జయంతి



**తెనాలి రూరల్ న్యూస్ :** పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా, బుధవారం రూరల్ గ్రామమైన అంగలకుదురు లో వారికి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా, పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ, సేవలను, కొనియాడారు. ప్రజలందరు వారి మార్గం లో నడవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కటారి వాసుదేవ నాయుడు, రూరల్ మండల బిజెపి అధ్యక్షులు, కడియాల నందకిషోర్ ఆధ్వర్యంలో, వై కామేశ్వరరావు, కొవ్వూరు శ్రీనివాసు, డాక్టర్ జార్జ్, యోగానంద కిషోర్, మంద జనార్ధన్, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగినది

## ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం....

### వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య



**పొన్నూరు మేజర్ న్యూస్:** 2024 ఎన్నికల టైం లో కూటమి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు అందిస్తామని అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని తుంగలో తొక్కారని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య ఆరోపించారు . స్థానిక ఆయన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి పార్టీలు ఎన్నికల ప్రచారం సమయంలో సూపర్ సిక్స్ పథకాలు ముద్రించిన పాంప్లెట్లు స్టిక్కర్లు ప్రతి ఇంటికి అతికించి ఓట్లు అడిగారని, అధికారంలోకి వచ్చిన తర్వాత వంద రోజుల పాలన పై ప్రజల్లోకి వెళుతూ "ఇది మంచి ప్రభుత్వం" అనే స్టిక్కర్లు ఇంటింటికి అతికిస్తూ ప్రచారం చేసుకుంటున్నారే తప్ప ఈ 100 రోజుల్లో మేము ఇది చేసాము అని చెప్పు కోవడం గానీ, సూపర్ సిక్స్ పథకాలలో ఇవి పూర్తి చేశామని చెప్పుకోలేని పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం ఉన్నదని ఆయన ఆరోపించారు. కులం పునాదులపై ఏ రాజకీయ పార్టీ నిలువ లేదని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చెప్పిన విషయాన్ని కొంతమంది రాజకీయ పార్టీ లు పెట్టిన నాయకులు ఆయన మాటలను విస్మరించి కులమత రాజకీయాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని కులాల మతాలవారు ఒకరి కులమతాల ను మరొక కులమతాల వారు గౌరవించుకునే విధంగా నడుచు కుంటున్న వారి మధ్య కూటమి ప్రభుత్వం చిచ్చు పెడుతుందని, దీన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారని తగిన సమయంలో ఈ కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని, ఇప్పటికైనా ప్రజల మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడటం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

## ఫిరంగిపురం నూతన ఎంపీడీఓగా వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ



ఫిరంగిపురం మండల నూతన ఎంపీడీఓగా ఎన్. వెంకటేశ్వరరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన నరసరావుపేట నుండి ఫిరంగిపురం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిరోజు మూడుసార్లు బయోమెట్రిక్ హాజరు వేయాలన్నారు.

# గాన గంధర్వుడు ఎస్పీబాలుకి నివాళి



**తెనాలి టౌన్ న్యూస్:** సాధనతో తను ఎంచుకున్న మార్గంలో గానగంధర్వుడిగా, కీర్తి ప్రతిష్టలు సాధించుకున్న ఎస్పీ బాలసుబ్రమణ్యం నేటి తరానికి ఆదర్శప్రాయులని, పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఎస్పీ బాలు 4వ వర్ధంతి సందర్భంగా స్థానిక వివేక మహిళా కళాశాలలో జరిగిన, కార్యక్రమంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. వివేక విద్యాసంస్థల అధినేత రావిపాటి వీరనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామరాజు, ఆధ్వర్యంలో జరిగిన ఈ సంస్మరణ కార్యక్రమంలో పలువురు వక్తలు ఎస్పీ బాలు ఔన్నత్యాన్ని గురించి వివరించారు. ఆయన గాత్రం అమరం,ఆయన పాట అజరామరం,ఆయన గొంతు పవిత్ర గంగా ప్రవాహం, ఆయన సంగీతఝరిని ఆస్వాదించిన ప్రతి హృదయం, ప్రతి హృదయం ఆనందమయం. ఆయన గానం అజరామరం. మరువలేని మరపురాని ఆ గానం, మధురాతి మధురం. అని వార్తలు పేర్కొన్నారు ముందుగా ఎస్పీ బాలసుబ్రమణ్యం చిత్రపటానికి నివాళు లర్పించారు. తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ కార్యదర్శి బుల్లిముంత కృష్ణ, ప్రముఖ గాయకులు నీలాంబరం ను ఈ సందర్భంగా సన్మానించారు. వివిధ భాషలలో 43 వేల పాటలు పాడి, గిన్నిస్ బుక్ రికార్డు సాధించి, పద్మశ్రీ,పద్మభూషణ్, వంటి అత్యున్నత పురస్కారాలు పొందిన ఎస్పీ బాలును నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. 2021 లో ఆయన మరణానంతరం భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ బిరుదుతో సత్కరించిందన్నారు. గాయకుడిగా,నటుడిగా, సంగీత దర్శకుడిగా, డబ్బింగ్ ఆర్టిస్టుగా, నిర్మాతగా, పాడుతా తీయగా కార్యక్రమం ద్వారా, యువ గాయకులను వెలుగులోకి తీసుకువచ్చిన గురువుగా, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు అన్నారు. అనంతరం గాయకుడు నీలాంబరం ఆధ్వర్యంలో, కృష్ణ సంగీత దర్శకత్వంలో, ఎస్పీ బాలు పాటల సంగీత విభావరి నిర్వహించారు.

# న్యూరో అసోసియేషన్ విరాళం

**గుంటూరు మెడికల్ :** ఈ ఏడాది గుంటూరులో న్యూరోసైంటిస్టుల కార్యక్రమం విజయవంతం అయిన సందర్భగా ఆ విభాగం అసోసియేషన్ న్యూరోసర్జరీ విభాగాలకు నాలుగు లక్షల విరాళాన్ని అందించిందని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఆ మొత్తాన్ని విద్యాపరమైన అవసరాల కోసం ల్యాప్‌టాప్‌లు కొనుగోలు చేయడానికి వినియోగించినట్లు తెలిపారు. న్యూరాలజీ సమావేశం మందిరంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. న్యూరాలజీ విభాగానికి రెండు లక్షలు, న్యూరోసర్జరీ విభాగానికి మరో రెండు లక్షలు అందించిన ఏపీ ఎన్ ఎస్ ఏ గుంటూరు విభాగం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ తారక నాథ్, డాక్టర్ విజయ ఆసుపత్రి అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. పేద ప్రజలకు అంకితభావంతో సేవలు అందిస్తున్న రెండు విభాగాలను ఆయన ప్రశంసించారు. న్యూరాలజీ విభాగంలోని



స్ట్రోక్ యూనిట్‌కు ఐ ఎస్ ఓ స్టాండర్డ్ సర్టిఫికేషన్ లభించిందని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో న్యూరాలజీ హెచ్ ఓ డి డాక్టర్ అరుణ కుమారి, న్యూరర్జరీ హెచ్ ఓ డి డాక్టర్ సత్యనారాయణ మూర్తి, సహాయ ప్రొఫెసర్లు డాక్టర్ బిందు నర్మద, డాక్టర్ భార్గవి దేవి, న్యూరో సైంటిస్టుల సంఘం గుంటూరు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డాక్టర్ శివరామ కృష్ణ, డాక్టర్ వీరమ్మ పాల్గొన్నారు.

# పసిడిలో తరుగు పేరుతో పక్కా దగా.!

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు మోసపోతున్నారు. వ్యాపారులు నాణ్యత తక్కువగా ఉన్న బంగారం వినియోగదారులకు అంటగడుతూ.. భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. బంగార వ్యాపారులు చాలా మంది రసీదులు ఇవ్వకుండా ప్రభుత్వ పన్నులు కూడ ఎగవేస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వం ఖజానాకు కోట్లాది రూపాయలు కన్నం పడుతోంది. అంతేకాక వాణిజ్య పన్నుల శాఖ పన్నుల చెల్లింపులోనూ, ఆదాయ పన్నుల చెల్లింపులోనూ, ఎగనామం పెడుతున్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో బంగారం నగల హాల్‌మార్క్ నిర్ణయించే బిఎస్ఐ స్టాండర్డ్ బంగారం తనిఖీ కేంద్రం సక్రమంగా పని చేయక పోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వెరసి కల్తీ ఎక్కువగా ఉండి బంగారం శాతం తక్కువగా ఉన్న నగలు కొనుగోలు చేసి ఈ ప్రాంత ప్రజలు మోసపోతున్నారు. ఒకప్పుడు కులవృత్తికి పరిమితమైన బంగారం నగల తయారీలో వివిధ వర్గాల వ్యాపారులు రంగప్రవేశం చేశారు. దానికి తోడు జిల్లా కేంద్రాల్లో కార్పోరేట్ సంస్థలు వెలిశాయి. దీంతో కులవృత్తిని నమ్ముకున్న కంసాలీలు కూలీలయ్యారు. బహుళజాతి సంస్థలు, పెట్టుబడిదారుల దుకాణాల్లో రోజువారీ కూలీలుగా పొట్టపోసుకుంటున్నారు. కంసాలీల పనితనాన్ని పెట్టుబడిగా పెట్టి వ్యాపారులు సిండికేట్‌గా మారి, దోపిడీకి పాల్పడుతున్నారు. బంగారం తూకంలో కూడ మోసం జరుగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఎక్కడ బంగారం సొత్తు చోరీ జరిగిన ఉమ్మడి జిల్లాలో కొంతమంది వ్యాపారులనే తీసుకువెళ్లడం జరుగుతోంది. తరచూ భారీ ఎత్తున రికవరీలు కూడా జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో జిల్లాలో బంగారం వ్యాపారంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యాపారంలో ఎలాంటి రిజిష్టర్‌లు నిర్వహించడం లేదని తెలుస్తోంది

కల్తీ బంగారంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్వచ్ఛమైన బంగారం 24 క్యారెట్లు ఉండి. 100 శాతం ఫిట్‌నెస్ కలిగి ఉండాలి. బంగారు నగలలో బంగారం శాతం 91.6 నాణ్యత కలిగి ఉండాలి. అలాగే 22 క్యారెట్స్ కలిగి ఉండాలి. ఎందుకంటే బంగారు నగలు తయారు చేసేటప్పుడు అతకడం కోసం అందులో రాగి, వెండిని కలుపుతారు. అయితే ప్రస్తుతం కెడియం అనేలోహాన్నికలుపుతున్నారు. కెడియం కలపడం మూలంగా అతుకు వేసిన చోట తెలుపురాకుండా ఉంటుంది. కానీ ఈ ప్రాంతంలో బంగారు నగల తయారీలో రాగి, వెండి శాతంఅధికంగాఉంటుందని విమర్శలున్నాయి. ఏరోజుకు ఆరోజు బొంబాయి నుంచి వచ్చే బంగారం ధర, ఆర్ణమెంట్ ధర ప్రకారం బంగారం విక్రయాలు జరగాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ బొంబాయి రేటుకంటే తక్కువ రేటుకే బంగారం విక్రయి స్తారు. కారణం కల్తీ ఎక్కువగా ఉంటుందని సమాచారం. ఈ ప్రాంతంలో తయారు చేసిన ఆభరణాలలో 80 శాతానికి మించి బంగారం ఫిట్‌నెస్ ఉండడం లేదని ప్రజలు చెబుతున్నారు. 18 క్యారెట్లు మాత్రమే ఇస్తున్నారని కొంతమంది మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా బంగారంలో రాగిశాతం ఎక్కువ కలుపుతున్నారు. దాంతో ప్రజలు మోసపోతున్నారు.

**68 శాతమే బంగారం..** ఇటీవల కొంతమంది మహిళలు తమ బంగార వస్తువును కరిగించి మరో వస్తువును తయారు చేయించుకోవడం ఈ ప్రాంతంలో ఆనువాయితీగా మారింది.. ఇందుకోసం కోసం బంగారం కరిగించే వ్యక్తుల వద్దకు వెళుతున్నారు. ముఖ్యంగా బంగారం తయారీ పనుల్లో పేరుగాంచిన కంసాలి మాత్రమే అందులో ఉన్న లోపాలను వెంటనే గుర్తిస్తారు. బాపట్ల, పల్నాడు ప్రాంతాల్లో కొంతమంది మహిళలు పాత బంగారాన్ని కరిగించి కొత్త వస్తువులు తయారు చేయించేందుకు. కంసాలి వద్దకు వెళ్లగా ఆ వస్తువును చూసి కంసాలి ఆశ్చర్యపోయాడు. ఎందుకంటే అందులో 70 శాతంకు మించి బంగారం లేదు. ఆ వస్తువును విజయవాడ హాల్‌మార్క్ సెంటర్‌కు పంపి తనిఖీ చేయించగా 4 గ్రాముల బంగారంలో బంగారం శాతం 68.12రాగా, రాగి శాతం 16.47, వెండి శాతం 15.23 మాత్రమే ఉంది. దీంతో పాత బంగారాన్ని కలిగించిన మహిళలుఆ తీవ్ర మనస్తాపానికి గురైనట్టు తెలిసింది గతంలో ఆ వస్తువును విక్రయించిన వ్యాపారి రసీదు ఇవ్వకపోవడంతో ఆ వ్యాపారిని ప్రశ్నించే అవకాశం లేకుండాపోయింది.

**నగల తయారీలో తరుగు పేరుతో మోసం..** నగల తయారీలో తరుగు పేరుతో ప్రధానంగా మోసం జరుగుతుంది. పాత నగలు తీసుకువెళ్లి వ్యాపారికి ఇచ్చినప్పుడు అందులో 10 నుంచి 20 శాతం తరుగుతీసి 80 శాతం బంగారానికే లెక్క కడుతున్నారు. అలాగే కొత్తగా 10 గ్రాముల బంగారం వస్తువు కొనుగోలు చేసినప్పుడు అందులో నగ తయారీ సమయంలో బంగారం వృథాగా పోతుందని, తరుగు ఉంటుందని, 9 గ్రాములే లెక్కకట్టి ఇస్తున్నారు. ఇది చిన్న చిన్న దుకాణాలు మొదలు, కార్పోరేట్ దుకాణాల వరకు ఇదే పథకం ఉన్నప్పటికీ ఇక్కడే బంగారం తరుగులో మోసం జరుగుతోందని గుర్తించాలి. ప్రధానంగా బంగారు నగలలో బంగారం శాతం తక్కువగా ఉండి, రాగి శాతం ప్రమాణాలకు మించి ఉంటుందనే అనుమానాలు ఉన్నాయి. అయితే తక్షణం నాణ్యత పరీక్షించుకోవడానికి సరైన హాల్‌మార్క్ నిర్ధారిత కేంద్రం లేనందున, బంగారం ప్రమాణం నిర్ణయించలేకపోతున్నారు. కొంతమంది వ్యాపారులు ప్రయివేట్ హాల్‌మార్క్ రసీదులు ఇచ్చినప్పటికీ ఆ హాల్‌మార్క్ సెంటర్లో కూడా వ్యాపారులు చెప్పిన బంగారం శాతం నమోదు చేసి ఇస్తున్నారనే ప్రచారం కూడా ఉంది. హాల్‌మార్క్ సెంటర్లలో కూడా అక్రమాలు జరుగుతున్నాయనే ప్రచారం ఉంది.

కొంతమంది వ్యాపారులు సిండికేట్ మారి బంగారం కొనుగోలు దారులను దగా చేస్తున్నారు గుంటూరు, తెనాలి, నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి వంటి పట్టణాల్లో కొంతమందిబడా బంగారం వ్యాపారులు సిండికేట్‌గా మారి వ్యాపారం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కడ ఎవ్వరికి ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కారం పేరుతో అందరూ కలిసి వెళ్తారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టిన చందంగా ఇక్కడి వ్యాపారులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి జై కొడుతున్నారు. దాంతో తమ చీకటి వ్యాపారానికి రాచబాట వేసుకుంటున్నారు. ప్రధానంగా ఇతర వృత్తులకు చెందిన వ్యాపారులు ఈ వ్యాపారంలో అడుగుపెట్టి కల్తీమయం చేశారని, కుల వృత్తిపైనే ఆధారపడి జీవనోపాధి పొందుతున్న వృత్తిదారులు అంటున్నారు. బంగారం వృత్తిదారులు లక్షలు పెట్టుబడి పెట్టే స్థోమతలేక, భారీ భవనాలు, సెట్టింగులు, ప్రచారం, వినియోగదారులకు అప్పులు పెట్టే ఆర్థిక వెసులుబాటులేకపోవడంతో చితికిపోతున్నారు. బడా వ్యాపారుల వద్ద కూలీలుగా మారు తున్నారు. ఈ వ్యాపారంలో కల్తీచేసే కొంతమంది కోటీశ్వర్లు కాగా నమ్మకంగా వ్యాపారం చేసే కొంతమంది వ్యాపారులు దివాలా తీసిన వారు కూడా లేకపోలేదు. కొంతమంది చిరువ్యాపారులు వ్యాపారనమ్మకం పాటించడంతోనే గుంటూరు, తెనాలి వంటి పట్టణాల్లో బంగారం అమ్మకాలకు గిరాకీ ఉందని చెప్పకతప్పదు

## అంబేద్కర్ భవనం మరియు ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్స్ పునఃప్రారంభించండి



**పెదకాకాని మేజర్ న్యూస్:** బుధవారం గుంటూరు జిల్లా కలెక్టర్ కె ఎస్ నాగలక్ష్మిని టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. కన్నా లక్ష్మీనారాయణ మంత్రిగా ఉన్న సమయంలో ఏసి కళాశాల ఎదురుగా ఉన్న అంబేద్కర్ భవనం నిర్మాణానికి 5 కోట్ల రూపాయలు కేటాయించారని టిడిపి హయాంలో సగం పూర్తి చేసి నక్కా ఆనందబాబు మంత్రిగా మరో 6 కోట్లు కేటాయిస్తే గత ప్రభుత్వం ఆ నిధులను వెనక్కి తీసుకోవడంతో నిర్మాణం ఆగిపోయిందని గత 5 ఏళ్లలో 10 కోట్లు కేటాయించామని మాటలతో కాలయాపన చేసి గంప మట్టి కూడా వేయలేదని అంబేద్కర్ భవన్ నిర్మాణం చేపట్టి దళితులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లాలో ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్స్ కూడా పునఃప్రారంభం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ అంబేద్కర్ భవన్ నిర్మాణానికి ఎస్టిమేషన్ చేయిస్తామని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్స్ కూడా పునఃప్రారంభం చేసి ప్రైవేటు కోచింగ్ సెంటర్లకు ధీటుగా శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపడతామని తెలిపారు.

## విజన్ 2047 గురించి ప్రజలకు తెలియాలి

(మొదటిపేజీ తరువాయి)

స్వర్ణాంధ్రని అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి సరికొత్త విజన్ తో స్వర్ణాంధ్ర ఏ 2047 డాక్యుమెంట్ రూపొందించడంలో ప్రజలను భాగస్వాములను చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వరదల వలన తీవ్ర ఇబ్బందులు పడిన విజయవాడలోని పలు ప్రాంతాలను అత్యంత వేగంగా పునరావాస, సహాయక చర్యలు చేపట్టడం, అండగా నిలిచారన్నారు. రైతులకు, పారిశ్రామిక రంగాలను ప్రోత్సహిస్తూ రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047 డాక్యుమెంట్ కోసం ప్రజలు తమ సెల్ ఫోన్ ద్వారా సచివాలయ సిబ్బంది అందించే కరపత్రాల్లోని క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి, తమ అభిప్రాయాలను తెలియచేయాలని కోరారు. బుడంపాడులోని సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని, త్వరలో పరిష్కారం జరుగుతాయని తెలిపారు. గుంటూరు తూర్పు ఎంఎల్ఏ మహ్మద్ నసీర్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతీ కార్యక్రమం రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ఉంటాయన్నారు. 100 రోజుల పాలనపై ప్రజల్లో అద్భుత స్పందన వచ్చిందని, రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ ని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ముఖ్యమంత్రి తీర్చిదిద్దుతారన్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ఆశాకిరణంగా నిలుస్తుందని, అందుకు ప్రజలు తమ విలువైన అభిప్రాయాలను అందించాలని కోరారు. అనంతరం ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అందించిన వినతి పత్రాలను ఎంఎల్ఏలు, కమిషనర్, అధికారులు తీసుకున్నారు. డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, డిప్యూటీ సిటి ప్లానర్ శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, కార్పొరేటర్లు దాసరి లక్ష్మీ దుర్గ, షేక్ మీరావలి, ఈఈ కొండారెడ్డి, డిఈఈలు కళ్యాణరావు, శ్రీధర్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## తిరుమలకు వైఎస్ జగన్ పయనం..

(మొదటిపేజీ తరువాయి)

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. "తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో, కావాలని అబద్ధాలాడి, జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు తిరుమలను, తిరుమల లడ్డూను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేసినందుకు, చంద్రబాబు చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో సెప్టెంబరు 28, శనివారం రోజున పూజల్లో పాల్గొనాలని" వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. అదే రోజు తిరుమల శ్రీవారి దర్శనం కోసం వైఎస్ జగన్ తిరుమల వెళ్లనున్నారు.

## రాష్ట్ర పునర్నిర్మాణంలో అందరూ భాగస్వామ్యులం కావాలి

**గుంటూరు మేజర్ న్యూస్:** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అన్నివిధాలా నష్టపోయిందని , వైసీపీ నేతలు తమ అరాచక, అవినీతి, దాష్టిక పాలనతో వ్యవస్థలన్నింటినీ కుప్పకూల్చారని, ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్రాన్ని పునర్ నిర్మించు కోవటంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ అన్నారు స్వర్ణా%శీ%ధ్ర2047ఏ విజన్ లో భాగంగా 22 వ డివిజన్ లో గ్రామ సభలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ 2047 నాటికి స్వతంత్రం వచ్చింది వందేళ్లు పూర్తి అవుతున్న నేపథ్యంలో అప్పటికి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను ఆర్థిక అగ్రగామిగా నిలబెట్టాలని కృషి చేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు ప్రజలు బాసటగా నిలవాలని కోరారు. మారుతున్న సాంకేతిక, భౌగోళిక, వాతావరణ మార్పులకు అనుగుణంగా మనం కూడా ముందుకు సాగాలన్నారు. ఆరోగ్య, ఆనందాంధ్రప్రదేశ్ సాకారం కావాలంటే ప్రతీ ఒక్కరూ బాధ్యతతో కూడిన జీవనశైలి అలవర్చుకోవాలని పేర్కొన్నారు.

# వీరవట్నంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం..





- **ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ**
- **ఘన స్వాగతం పలికిన వీరట్నం గ్రామ ప్రజలు**

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** రొంపిచర్ల మండలం వీరట్నం గ్రామంలో “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమం బుధవారం కోలహలంగా జరిగింది. ఈ సందర్భంగా నరసరావుపేట ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు కు వీరట్నం గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. వంద రోజులలో కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతిని అందించిన పాలన గురించి ఎమ్మెల్యే వివరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల రాష్టాన్ని అభివృద్ధిలో నాశనం చేసారని మండిపడ్డారు. ఏపీ ముఖ్యమంత్రి రాష్ట్రభివృద్ధి కోసం పాటుపడుతున్నారని తెలిపారు. తాను ప్రజలకు నియోజకవర్గంలో అన్ని వేళలా అందుబాటులో ఉంటానని, కష్టాల్లో కుటుంబ సభ్యుడిగా తోడుగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో నల్లపాటి రామచంద్ర ప్రసాద్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్పీ బాలసుబ్రమణ్యంకు ఘన నివాళి..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఎస్పీ బాలసుబ్రమణ్యం నాలుగో వర్ధంతి సందర్భంగా నరసరావుపేట లోని ప్రకాష్ నగర్ లోని టౌన్ హాల్ ప్రాంగణంలో బుధవారం ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట కళా వేదిక పొన్నపాటి ఈశ్వర్ రెడ్డి, మంజీరా మెలోడీస్ కొఠారి రంజిత్ కుమార్,బివి చంద్రశేఖర్ రావు, ఓగూరి నాగేశ్వరరావు వాగ్దేవి ఓఎన్ ఆర్, నరసరావుపేట పట్టణ కళాకారుల సంఘం, ఏ కే ఏ అసోసియేషన్ బాలసుబ్రమణ్యం, అభిమానులు, బత్తుల మురళి, చేగు వెంకటేశ్వరరావు, కుమారస్వామి ,అయ్యప్ప భజన బృందం, పట్టణ కళాకారులు, స్వర్ణ చిన్నరామిరెడ్డి శ్రీనాథ సాహితి పరిషత్ అధ్యక్షులు, విద్యాసాగర్,చేవూరి హనుమంతరావు, మల్లి స్వామి, సుంకర ఆంజనేయులు, దుర్గాస్వామి, జోజి, తదితరులు పాల్గొన్నారు.

## ముక్కెళ్ళపాడులో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం




**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈవోపీఆర్డి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంపై అవగాహన, బైక్ ర్యాలి, డంపింగ్ యార్డ్స్ షెడ్లను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మం డల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, చింతలచెరువు సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎం. నాగరాజకుమారి, పంచాయతీ కార్యదర్శులు లాలు, వెంకట్రావు, అంగన్వాడి టీచర్, ఆయా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ రఫాని



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట పట్టణంలోని విశ్వనాథ్ థియేటర్ సెంటర్,స్మశానం రోడ్డు,మార్కెట్ సెంటర్ నందు రాత్రి ,వేకువ జామున పడిన భారీ వర్షానికి పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని.అనంతరం మురుగు నీరు ఎక్కడ నిలువ లేకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు.

## 15,16 వార్డుల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని 15,16 వార్డుల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, రాష్ట్ర బులియన్ మర్చంట్ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్, మున్సిపల్ కమిషనర్ జస్వంత్, బిజెపి నాయకులు రంగశెట్టి రామకృష్ణ, చాంబర్ కామర్స్ ఇండస్ట్రీ వనమా సాంబశివ రావు, తెలుగుదేశం పార్టీ మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు పరిహారం అందించటం హర్షదాయకం : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వరద బాధితులకు నష్టపరిహారం అందించడం పై పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ హర్షం వ్యక్తం చేశారు. పెదకూరపాడు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ చంద్రబాబు భారీ విపత్తులో బాధితులకు అండగా నిలవడమే కాకుండా ప్రతి క్షణం ప్రజల్లో ఉంటూ బాధితులకు ధైర్యాన్నిచ్చారన్నారు. పది రోజులకు పైగా ప్రజల్లో ఉంటూ రాత్రి పగలు తేడా లేకుండా సేవలు అందించారన్నారు. చంద్రబాబు సమన్వయంతో ఎంతో మంది ప్రాణాలు కాపాడ గలిగారన్నారు. వరద బాధితులకు అన్నీ సహాయ సహకారాలు అందించడంలో చంద్రబాబు నిర్విరామంగా కృషి చేశారన్నారు. బాధితులను అన్నీ విధాలుగా ఆదుకుంటూ నష్టపరిహారాన్ని అందించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 జిల్లాలలో వరదలతో నష్టపోయిన 4 లక్షల మంది బాధితులకు 600 వందల కోట్ల రూపాయలను పరిహారంగా అందించడం గొప్ప విషయమన్నారు. నేరుగా ముఖ్యమంత్రి బాధితుల ఖాతాలలో పరిహారాన్ని జమ చేయడం సంతోషకరమైన విషయమన్నారు. ఎన్ టి ఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు పరిహారాన్ని విడుదుల చేశారన్నారు. పెదకూరపాడు నియోజ కవర్గంలో వరదల కారణంగా నష్టపోయిన బాధితులకు కూడా నష్ట పరిహారం అందుతుందన్నారు. ఎన్నడూ లేని విధంగా అతి త్వరగా బాధితుల ఖాతాలో పరిహారాన్ని జమ చేసిన ఘనత చంద్రబాబు కే దక్కుతుందన్నారు.

## ఆటల పోటీల్లో గీతమ్స్ విద్యార్థుల ప్రతిభ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఈనెల 23, 24 తేదీలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఆటల పోటీలలో అండర్ 14, అండర్ 17 స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్న గీతమ్స్ విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక కాబడ్డారని పాఠశాల ప్రిన్సిపల్ ఎం కృష్ణవేణి తెలిపారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి అభినందన సభ కు గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరై మాట్లాడుతూ.. అండర్ 14 విభాగంలో ఖో,ఖో ఆట కు ఎం యోగి రంజిత్, కే అక్షిత్ ,పి అభిరామ్ అర్హత సాధించగా అండర్ 17 విభాగంలో ఖో,ఖో ఆట లో ఎన్ సాయి చరణ్ రెడ్డి ,ఎం అభినాష్ రెడ్డి ,ఎస్ ప్రమోద్, కే ఎల్ వి సాయి గణేష్, కె అభిలాష్ రెడ్డి లు అర్హత సాధించారు. అదేవిధంగా అండర్ 17 వాలీబాల్ విభాగంలో ఏ బాల నందీశ్వర్ రెడ్డి, ఎల్ ఆనంద్ అర్హత సాధించగా, అథ్లెటిక్ విభాగంలో 800 మీటర్లలో ప్రథమ స్థానం 1500 మీటర్లలో ద్వితీయ స్థానాన్ని ఎన్ సాయి చరణ్ రెడ్డి సాధించడం జరిగింది. అండర్ 17 విభాగంలో లాంగ్ జంప్ తృతీయ స్థానాన్ని ఎం మనోహర్ సాధించారని కరస్పాండెంట్ కోటిరెడ్డి తెలియజేశారు. అనంతరం ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్, గోపి, సాల్మన్, వీరాంజనేయులు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులకు వేదికగా దూరవిద్య : అక్బర్ అలీ



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** చదువు మధ్యలో మానేసిన వారికి ,చిరు ఉద్యోగులకు, కళాశాలకు వెళ్లకుండా ఉన్నత విద్య చదువుకోవాలి అనేకునే వారికి దూర విద్య ఉత్తమంగా ఉపయోగ పడుతుందని ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎన్.అక్బర్ అన్నారు .అడ్మిషన్ల పెంపుదల ప్రక్రియలో భాగంగా సత్తెనపల్లి మండలం నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ సెంటర్ ను సందర్శించి అడ్మిషన్ల ప్రక్రియ పై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూరవిద్య ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యని నేర్చుకోవడానికి మంచి అవకాశం ఉందని అలీ తెలిపారు. మండలాల వారీగా పాఠశాలల వారీగా పదవ తరగతి తప్పిన మరియు మధ్యలో బడి మానివేసిన వారి వివరాలను ఇవ్వడం జరిగిందని వారిని సంప్రదించి అడ్మిషన్ చేయాలని కోరారు. సత్తెనపల్లి మండల విద్యాశాఖ అధికారి ఏ.శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసి ఓపెన్ స్కూల్ సొసైటీ వారి పోస్టర్ ని ఆవిష్కరించి అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయడంలో సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఓపెన్ స్కూల్ పాఠశాలల, కళాశాలల కో ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాచవరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం..

- లాభసాటి వ్యవసాయానికి ఇది నాంది
- రైతులు వ్యవసాయాన్ని పండగలా చేసుకోవాలి
- ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేటలోని రొంపిచర్ల మండలం మాచవరం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే ఉద్దేశంతో ఎన్డీఏ ప్రభుత్వం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. "పొలం పిలుస్తుంది" కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారులు, రైతులకు వ్యవసాయ మెలుకువలు నేర్పించి పంట దిగుబడిని



పెంచేందుకు సహకరించాలని, లాభసాటి వ్యవసాయానికి పొలం పిలుస్తుంది కార్యక్రమం నాంది పలుకుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ఆశాభావం వ్యక్తం చేశారు. అంది వచ్చిన అన్ని అవకాశాలను అందిపుచ్చుకొని రైతులు వ్యవసాయాన్ని పండగలా చేయడమే ఎన్డీఏ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. రైతు మోహంలో చిరునవ్వులు చూడడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.

# అలెగ్జాండర్ ఆధ్వర్యంలో తాలి బజావ్ కార్యక్రమం..

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఎపిసిసి అధ్యక్షులు షర్మిలా రెడ్డి ఆదేశాలతో "తాలి బజావ్" అనే కార్యక్రమమును నరసరావుపేట పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యములో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. టీడీపీ కూటమి అధికారంలోకి రావడానికి ముందు ప్రకటించిన సూపర్ 6 హామీలు అమలు చేయడంలో 100 రోజుల పరిపాలన పూర్తయినా ఎటువంటి ప్రయత్నం చేయకుండా విఫలమైనదని విమర్శించారు. సూపర్ 6 హామీలను వెంటనే అమలయ్యే విధముగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండు చేస్తున్నానని తాళి బజావు పేరిట ప్రోగ్రాం ఏర్పాటు



చేశారన్నారు. ముఖ్యంగా వక్తలు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి విఫల పరిపాలన నుండి ఆంధ్ర ప్రదేశ్ తప్పించుకొని టీడీపీ కూటమి నీ అధికారంలోకి తీసుకొస్తే కూటమి ఎన్నికల సమయములో ఇచ్చిన హామీలు సూపర్ 6 హామీ లలో ఒక్కటి కూడా మొదలు పెట్ట కుండా సున్న మార్కులతో ఫెయిల్ ఐనదని పేర్కొన్నారు. ఇప్పటికైనా టీడీపీ కూటమి ప్రభుత్వము కళ్ళు తెరుచుకొని డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని ప్రజలకు మంచి పరిపాలనను అందించాలని, లేకపోతే వైసిపి పార్టీకి పట్టిన గతి నేటి పాలకులకు పడుతుందని హెచ్చరించారు. సూపర్ 6 తక్షణమే అమలు చెయ్యాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర నాయకులు మద్దు రాధాక్రిష్ణ, వేదాద్రి, జ్ఞానరాజ్పాల్, మాచర్ల ఇన్చార్జి డా.రామచంద్ర రెడ్డి సత్తెనపల్లి ఇన్చార్జి చుక్క చంద్రప్పాల్, వినుకొండ ఇన్చార్జి చెన్న శ్రీనివాస్ , నరసరావుపేట ఇన్చార్జి బాషా, పిసిసి డెలిగేట్ సీదా కృష్ణ, యూత్ నాగేంద్ర , రవికిషోర్, బ్రహ్మయ్య, స్వర్ణ శ్రీను, అరాఫత్, ప్రేమ్, నాగార్జున, కొండలు భారత్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రం నిర్మించారు.. విద్యుత్ సరఫరా కల్పించడం మరిచారు..

**నూజండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని ఐనఓలు గ్రామంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లక్షల రూపాయలు వెచ్చించి రైతు భరోసా కేంద్రం నిర్మించారు.నిర్మించి సూమారు రెండు సంవత్సరాలు కావస్తున్నా అందులో విద్యుత్ సదుపాయం మాత్రం కల్పించలేదని గ్రామస్తులు చెబుతున్నారు. రైతు భరోసా కేంద్రం నిర్మించినా విద్యుత్ సౌకర్యం కల్పించడానికి ఆ శాఖ కు కట్ట వలసిన నగదు చెల్లించకపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సౌకర్యం కల్పించలేదని సమాచారం. 2023 జూలై నెలలో విద్యుత్ సౌకర్యం కోసం ఆ శాఖ కు అప్లికేషన్ అందజేసినా నేటి వరకు కనెక్షన్ కోసం నగదు చెల్లించలేదు.రైతు భరోసా కేంద్రం కు విద్యుత్ సౌకర్యం కల్పించలేదు.కూటమి ప్రభుత్వం లో నైనా రైతు భరోసా కేంద్రం కు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేస్తారా లేక లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రైతు భరోసా కేంద్రం ను అలా నిరుపయోగంగా వదిలేయడమేనా అని గ్రామస్తులు నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి.




# రైతులకు పెట్టుబడి సాయం, రెండు లక్షలు రుణమాఫీ చేయాలి : దర్శి శేషారావు

**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** అన్నదాత సుఖీభవ "పథకం ద్వారా పంట పెట్టుబడి సహాయం 20 వేల రూపాయలు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని రైతు సంఘం కోరింది. ఈ మేరకు ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దర్శి శేషారావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి తహసిల్దార్ దానియల్ కు వినతిపత్రం అందజేశారు. శేషారావు మాట్లాడుతూ గత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పంట పెట్టుబడి సహాయంగా కేంద్రం 6,000 వేలు, రాష్ట్ర ప్రభుత్వం వై.ఎస్.ఆర్ రైతు భరోసా పేరుతో 7,500 లు మొత్తం 13,500 లు రూపాయలు మూడువిడతలగా ఇచ్చారన్నారు. కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులకు ఇవ్వకున్న , రాష్ట్ర ప్రభుత్వమే 13,500 లు భూమి లేని ఎస్.సి., ఎస్.టి, బి.సి, మైనార్టీ కౌలు రైతులకు అమలు చేసిందన్నారు. కౌలు రైతులు, రైతు భరోసా పొందడానికి ప్రభుత్వం విధించిన నియమ, నిభందనల వలన భూమి లేని కౌలు రైతులందరూ పెట్టుబడి సహాయాన్ని పొందలేక పొయ్యారన్నారు.



ప్రస్తుత ప్రభుత్వం రైతు లందరికీ పెట్టుబడి సహాయం 20 వేలు ఇస్తామని ఎన్నికలలో రైతులకు హామీ ఇచ్చింది. "అన్నదాత సుఖీభవ" పేరుతో అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. విధి విధానాలను ప్రకటించి వెంటనే అమలు చేయాలని కోరారు.ఖరీఫ్ సీజన్ లో ప్రతి ఏటా జూన్ లో ఒక విడత రైతు భరోసా జమచేసేవారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ పూర్తి కావస్తుంది. కావున కేంద్రం ఇచ్చే కిసాన్ సమ్మాన్ నిధి తో పాటు , రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 20 వేల రూపాయలు, రైతులు, కౌలు రైతులకు వెంటనే ఇవ్వాలన్నారు. వర్షాలు, వరదలలో నష్ట పోయిన పంటలన్నింటికి పంట నష్టపరిహారం, పంటల భీమా పరిహారం చెల్లించాలన్నారు. ఈ క్రాప్‌లో నమోదు చేయని పంటలను కూడా గుర్తించి నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. 2014-19 సంవత్సరంలో రైతుల రుణ మాఫీని చివరి రెండువిడతల అమలు చేయలేదు. ఇప్పటికీ రైతులు అప్పులతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రతి రైతు అప్పుని 2 లక్షల వరకు ఒకే విడత మాఫీ చేసి రైతులు, కౌలు రైతుల్ని రుణ విముక్తుల్ని చేసి , ఆత్మహత్య ల బారి నుండి రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు, లింగంగుంట్ల సర్పంచ్ సారెకుక్క వెంకటేశ్వర్లు, ప్రతినిధులు కాల్వ అప్పారావు, సరిపూడి వెంకటేశ్వర్లు, రావి వేణు, ఏ జయచంద్రారెడ్డి, వి వెంకటరెడ్డి, బి రత్తయ్య పాల్గొన్నారు.

## ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తే మేలు



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** వ్యవసాయంలో ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తే పెట్టుబడులు తగ్గి, దిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందని నూజెండ్ల మండల వ్యవసాయాధికారిణి సుగుణా బేగం షేక్ తెలిపారు. మండలంలోని 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా ముక్కెళ్లపాడు, ఐనవోలు రైతు సేవా కేంద్రాలలో రైతులతో సమావేశం నిర్వహించారు. రైతుల కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించారు. ఆయా గ్రామాలలో సాగు చేసిన పంటలను పరిశీలించి రైతులకు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ఏలీషా, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు మణికంఠ,మురళీ, మార్కెట్ యార్డ్ సిబ్బంది నాగిరెడ్డి,రైతులు పాల్గొన్నారు.

## ఉచిత గ్రహణ మొర్రి స్క్రీనింగ్ క్యాంపు..

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** బసవతారకం స్మైల్ ట్రైన్ సెంటర్-బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్ సమగ్ర శిక్ష డాక్టర్ ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత గ్రహణ మొర్రి (పెదవి చిలుక అంగిలి చిలుక) స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తునట్లు పల్నాడు ఏపీసి డిఈవో సెల్వరాజ్ బుధవారం తెలిపారు. 6 నెలల వయస్సు నుండి 50 సంవత్సరాలు కలిగిన వ్యక్తులు ఈ శిబిరం లో హాజరు కాగలరని సూచించారు.

## లగడపాడు, కన్నెగండ్ల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండలంలోని లగడపాడు, కన్నెగండ్ల గ్రామాలలో ఏవో ఐ శాంతి ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో శాంతి రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రత్తిలో రసం పీల్చుపురుగుల జీవ నివారణ, గులాబీ రంగు పురుగు యాజమాన్య పద్ధతులను రైతులకు తెలియజేశారు. ప్రత్తిలో పూత,కాయ రాలకుండా ఉండటానికి బోరాన్ 1.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకొనవలెనని తెలియచేశారు. మట్టి పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులను వినియోగించుకొనవలనని తెలియజేశారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డుల ఆవశ్యకత గురించి యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ సిహెచ్. శ్రీనివాసరావు తెలియచేశారు. కార్యక్రమంలో కన్నెగండ్ల గ్రామ సర్పంచ్ కోరంపల్లి వెంకట్రామయ్య, వట్టికూటి శివయ్య, గ్రామ ఉద్యాన సహాయకులు వి. మధుసూదనరావు మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జనక్షేమం కోసం పనిచేసింది మంచి ప్రభుత్వం

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** నంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే "ఇది మంచి ప్రభుత్వం" అని ప్రజల చేత అనిపించుకుంది కూటమి ప్రభుత్వం.



దిగ్విజయంగా వంద రోజులు పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ మంత్రి,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలు మేరకు 35వ వార్డు నందు సచివాలయం నుండి "ఇది మంచి ప్రభుత్వం" కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ చైర్మన్ రఫాని, 35వ వార్డు పార్టీ అధ్యక్షులు కాసుల శివ కృష్ణ, వార్డు పార్టీ ప్రధాన కార్యదర్శి బచిన శరత్, సీనియర్ నాయకులు షేక్ కరీముల్లా, తేళ్ల సుబ్బారావు, సుభాని, భీమవరపు సుబ్బారావు, మూరుకొండ మల్లి బాబు, కొండ వీరయ్య, మిరియల రత్నకుమారి, ముల్ల కరిముల్ల, కుల్లి చిన్నబాబు, షేక్ జానీ బాషా, కె.బి రోడ్డు మస్తాన్ వలి, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని ప్రజాప్రభుత్వానికి మద్దతుగా నిలవడం జరిగింది.

# చిత్తశుద్ధి లేని పూజ లేల.. జగన్ రెడ్డీ

- పాపప్రక్షాళన పేరుతో ఈ నెల 28న ఆలయాల్లో పూజలంటూ హడావిడి
- మండిపడ్డ మన్నవ మోహనకృష్ణ

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో
కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో గత ఐదేళ్ల పాటు ఘోరాతి ఘోరమైన పాపాలు చేసిన వైసీపీ... చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు మరో డ్రామాకు తెర తీసిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్ని మభ్య పెట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల్లో పూజలంటూ జగన్‌రెడ్డి నయా డ్రామాకు తెర తీశారని వ్యాఖ్యానించారు. పాపప్రక్షాళన పేరుతో ఈ నెల 28న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో పూజలు చేయాలని జగన్ పిలుపు ఇవ్వడం చూస్తుంటే 'ఆత్మశుద్ధిలేని యాచార మదిమేల' అనే వేమన శతకం గుర్తుకు వస్తుందన్నారు. 'మనసు నిర్మలంగా లేకుండా దుర్బుద్ధితో చేసే అచారం ఎందుకు? అపనమ్మకంతో దూరాలోచనలతో చేసే పూజలు ఎందుకు' అని



మోహనకృష్ణ ప్రశ్నించారు. బస్సు టిక్కెట్లపై అన్యమత ప్రచారం చేశారు. టీటీడీ వెబ్ సైట్‌లో అశ్లీల లింక్‌లు, కొండపై అన్యమత గుర్తులతో తిరుమల పవిత్రతను దెబ్బతీశారు. నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ నాయకులు, మంత్రులు వందలాది మంది వీఐపీ దర్శనాలు కల్పించారు. సామాన్య భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో నిల్చొని తీవ్ర అసౌకర్యానికి గురిచేశారు. శ్రీవారి అన్న ప్రసాదాలను కల్తీ చేశారు. ఇలా ఒక్కటేమిటి అనేక పాపాలు చేసి వైసీపీ నాయకులు ఇప్పుడు దొంగ పూజలు చేస్తే పాపాలు పోతాయా? వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలు చేసినట్లు ఇప్పుడు పాపప్రక్షాళన పేరుతో హడావిడి చేయడం విడ్డూరంగా ఉంది. ఏమాత్రం వైసీపీ నేతలకు చిత్తశుద్ధి ఉన్నా ఇలాంటి డ్రామాలు కట్టిపెట్టి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ విచారణకు సహకరించి చేసిన తప్పులకు శిక్ష అనుభించాలి. లేదంటే ప్రజలు క్షమించినా ఆ దేవుడు మిమ్మల్ని క్షమించడు." అని మోహనకృష్ణ హితవు పలికారు.

## మల్లవోలు ప్రీస్కూల్‌లో ఎక్విపెమెంట్స్ ప్రారంభం




మాచవరం, మేజర్ న్యూస్ : మాచవరం మండలం మల్లవోలు గ్రామంలో ఐసిడిఎస్ పిడుగురాళ్ల యూనిట్ ఆధ్వర్యంలో ప్రీస్కూలు ఎక్విప్మెంట్స్ ఇనాగ్రేషన్ చేయడం బుధవారం జరిగింది.ఈ కార్యక్రమంలో మాచవరం మండలం స్పెషల్ ఆఫీసర్ శ్రీకృష్ణదేవరాయలు, ఎంఈఓ 2 శ్రీధర్, ఎంపీడీవో పి. శ్రీనివాసరావు, ఇన్చార్జి సిడిపిఓ రుక్సానా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఈ ప్రీస్కూల్ మెటీరియల్ పిల్లలకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, దీనివల్ల పిల్లలకు శారీరక మానసిక అభివృద్ధి చెందుతారని ఆయన అన్నారు. ఎంఈఓ 2 శ్రీధర్ మరియు ఎంపీడీవో పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రీ స్కూల్ కు ఎటువంటి సాయం చేయడానికి అయినా తాము సిద్ధంగా ఉంటామని అన్నారు. ఎంఈఓ 2 శ్రీధర్ మాట్లాడుతూ ప్రీస్కూలు మెటీరియల్ వలన పిల్లల్లో స్కిల్ డెవలప్మెంట్ వృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిడిపిఓ రుక్సానా తో పాటు ఐసిడిఎస్ సూపర్వైజర్లు కోటేశ్వరి,అన్నపూర్ణ, వెంకటలక్ష్మి,ప్రసన్నకుమారి, నాగమణి,అంజలి, డిసిపి ఆఫీసు నుండికన్వీనర్ శ్రీనివాసరావు, స్కూల్ సిబ్బంది మరియదాసు, రఫీ, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు. ప్రీ స్కూల్ కి మెటీరియల్ ఇచ్చిన జిల్లా కలెక్టర్ కుకృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాల స్థాయిలో చెకుముకి పరీక్షల నిర్వహణ



వినుకొండ మేజర్ న్యూస్: జనవిజ్ఞాన వేదిక నిర్వహణలో నియోజకవర్గంలోని వివిధ ఉన్నత పాఠశాలలో చెకుముకి ప్రతిభా పరీక్షలు నిర్వహించడం జరిగిందని జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు జి.కమలారామ్ అన్నారు. స్థానిక పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జ్ఞన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు నిమ్స్ 24 డైరెక్టర్ ఎల్.యన్.రావు పరీక్ష పత్రాలు విడుదల చేశారు. ఈ పరీక్ష ద్వారా పాఠశాల స్థాయిలో 8 ,9 ,10 విద్యార్థుల నుండి ముగ్గురు ప్రతిభావంతులని నిర్ణయించి, తదుపరి మండల స్థాయిలో అక్టోబర్ ఒకటో తారీకు జరుగు పరీక్షలలో పాల్గొనవలసి ఉంటుందని జన విజ్ఞాన వేదిక కార్యదర్శి భాగవతుల రవికుమార్ తెలియజేశారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు కమలా రామ్, నిమ్స్ 24 వైద్యులు డాక్టర్ ఎల్ ఎన్ రావు ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి , భాగవతుల రవికుమార్, జెవివి యూత్ రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు శేఖర్, సిద్దిక్, పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

## నిత్య పెళ్లి కొడుకుపై కేసు నమోదు

ఈపూరు, మేజర్ న్యూస్ : ముచ్చటగా మూడు పెళ్ళిళ్ళు చేసుకున్న నిత్య పెళ్లి కొడుకు పై ఈపూరు పోలీసులు కేసు నమోదు చేశారు.బాధితురాలు, పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.మండలంలోని కొచ్చర్ల గ్రామానికి చెందిన ఐ.వీరాంజనేయులు తన కుమార్తె అంజలిని నరసరావుపేటకు చెందిన తిరుమల శెట్టి గోపీనాథ్ కి ఇచ్చి ఆగస్టు 24, 2023 వ సంవత్సరంలో వివాహం చేశారు.వివాహ అనంతరం కాపురానికి వెళ్ళిన కూతురు అంజలికి భయంకరమైన నిజం తెలిసింది.వివాహ సమయంలో భర్త తన బంధువుగా పరిచయం చేసిన మహిళతో సహజీవనం చేస్తున్నట్లు గుర్తించింది.తన కళ్ళముందే గోపీనాథ్ ఇంట్లో ఆ మహిళతో తలుపులు వేసుకొని ఉండటం చూసి సదరు విషయమై భార్య ప్రశ్నించడంతో ఇరువురి మధ్య గొడవలు మొదలైన్నాయి.గోపీనాథ్ భార్యను కొట్టడంతో పాటు పుట్టింటికి వెళ్ళమని బెదిరించసాగాడు.భార్య అంజలి పుట్టింటికి వెళ్ళినప్పటికీ గోపీనాథ్ వెళ్లలేదు.దీంతో వీరాంజనేయులు పెద్దల సమక్షంలో భార్యాభర్తల మధ్య రాజీ కుదిరించారు.మరలా కాపురానికి పంపిన పది రోజులకు భార్యాభర్తల మధ్య గొడవలు మొదలయ్యాయి. ఈసారి గోపీనాథ్ తన మనసులో ఉన్న మాటను బయట పెట్టాడు. దీంతో అంజలి భయపడి పుట్టింటికి వచ్చింది.అప్పటినుండి గోపీనాథ్ భార్య వద్దకు రావటం కానీ ఫోన్ చేయటం కానీ చేయలేదు.ఈ క్రమంలో వీరాంజనేయులు తన కూతురు కాపురం నాశనమైందని కూతురుతో ఈపూరు పోలీస్ లకు ఫిర్యాదు చేశారు.అంజలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ప్రత్తిపాటి మాతృమూర్తి చిన నారాయణమ్మ దశదినకర్మ

చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి చిన నారాయణమ్మ సంస్మరణ సభ చిలకలూరిపేట ప్రత్తిపాటి గార్డెన్స్‌లో బుధవారం జరిగింది. సంస్మరణ సభకు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజర య్యారు. ఇటీవల అనారోగ్యంతో చిన నారాయ ణమ్మ మృతి చెందిన సంగతి తెలిసిందే. దశదినకర్మ సందర్భంగా సంస్మరణ సభ ఏర్పాటు చేయగా హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు.. చిన నారాయణమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు కన్నా





లక్ష్మీనారాయణ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జీవీ ఆంజనేయులు, బూర్ల రామాంజనేయులు, చదలవాడ అరవిందబాబు, జూలకంటి బ్రహ్మానం దరెడ్డి, చింతమనేని ప్రభాకర్, తెనాలి శ్రావణ్ కుమార్, కొలికపూడి శ్రీనివాసరావు, తెదేపా సీనియర్ నేత, మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్‌రావు మాజీ ఎమ్మెల్యేలు కరణం బలరామకృష్ణమూర్తి, మక్కెన మల్లికార్జునరావు, బొల్లినేని వెంకటరామారావు, నన్నపనేని రాజకుమారి, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, దర్శి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, ఎస్పీ కంచి శ్రీనివాసరావు, సినీ నిర్మాత, నటుడు కొల్లా అశోక్‌కుమార్, సహా పలువురు ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## వాగ్దేవి కళాశాలలో ఘనంగా ఫార్మసీ డే వేడుకలు..

గురజాల మేజర్ న్యూస్ : పట్టణంలోని వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో వరల్డ్ ఫార్మసిస్ట్ డే కార్యక్రమాన్ని బుధవారం



ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సాయి కర్ల కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సాయి కర్ల కుమార్ మాట్లాడుతూ ఫార్మసీ విభాగం వైద్య చికిత్సలో ప్రత్యేక పాత్ర పోషిస్తుందని తెలియచేశారు. ఆసుపత్రిలో వైద్యులకు ఎంత ప్రాధాన్యత వుందో ఫర్మసిస్ట్ లకే అంతే ప్రాధాన్యత వుందన్నారు. ఆసుపత్రులలో వైద్యులు రోగుల జబ్బుల నివారణకు ప్రతిపాదించిన మందులను సక్రమంగా అందించడం లో ఫార్మాసిస్ట్ భాధ్యత క్లిష్టమైనది, ఆసుపత్రులలో మందులు ఇచ్చే సమయంలో ఫార్మసిస్ట్ లు అప్రమత్తంగా ఉండాల్సి ఉంటుంది అన్నారు. అలాగే ఫార్మసీ కళాశాల లో చదువుతున్న ప్రతి విద్యార్థి చదువులో తమ ప్రతిభ కనబర్చాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయులు డాక్టర్ సాయి కర్ల కుమార్ ను దుశ్శా లువా తో ఘనంగా సత్కరించారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : పాపకుమారి

దాచేపల్లి, మేజర్ న్యూస్ : రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మండల వ్యవసాయ అధికారి డి పాపకుమారి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



చేపట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం తక్కెళ్లపాడు ,పెదగార్లపాడు గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాపకుమారి మాట్లాడుతూ , రైతులందరూ ప్రతి సంవత్సరం వేసుకునే పంటలలో రసాయన ఎరువులు తగ్గించండి, జీవన ఎరువులు, పచ్చి రొట్టె ఎరువులు వాడమని, భూసార పరీక్ష చేయించుకొని సాయిల్ హెల్త్ కార్డ్ ఆధారంగా ఎరువుల మోతాదును నిర్ణయించిన మోతాదులను వాడవలసిందిగా కోరారు. ఈ క్రాప్ బుకింగ్ ద్వారా రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ పంట రుణాలు, క్రాప్ ఇన్సూరెన్స్, పంట విక్రయం మొదలగు ప్రయోజనములు ఉన్నవని వివరించారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు మామిడి చంద్రశేఖర రావు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు ఆవుల శివకృష్ణ, గ్రామ సర్పంచ్ కిచ్చంశెట్టి లక్ష్మీనారాయణ, సోము ప్రసాద్, బండి శ్రీనివాసరావు, కిచ్చం శెట్టి పకీరియా , పోలి పోలిశెట్టి బ్రహ్మానందరావు, వ్యవసాయ, పశుసంవర్ధక, ప్రకృతి వ్యవసాయ, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో ధూళిపాళ్ల నరేంద్రకు ఘన స్వాగతం పలికిన ఎన్నారై భాను

పెదకూరపాడు, మేజర్ న్యూస్ : సీనియర్ శాసనసభ్యులు, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కి ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు.. అమెరికా రాజధాని ప్రాంత బృహత్తర వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం స్వర్ణోత్సవ వేడుకలకు విశిష్ట అతిధిగా విచ్చేసిన ఆయనకు సంస్థ కార్యదర్శి మాగులూరి భానుప్రకాష్, ఎన్నారై తెలుగు దేశం అభిమానులు, తదితరులు రాజధాని ఎయిర్ పోర్టులో పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. సామాజిక, రాజకీయ రంగాలలో రాజకీయ చైతన్య వేదిక గుంటూరు జిల్లాలో ధూళిపాళ్ల నరేంద్ర స్థానం ప్రత్యేకం. క్రమశిక్షణ, కష్టించే తత్వంతో నేటి యువతకు రాజకీయాలలో ఆదర్శప్రాయుడ య్యారని మాగు లూరి భాను అన్నారు. యాభై సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రవాస తెలుగు సంస్థ స్వర్ణోత్సవ వేడుకలకు అతిధిగా ఆహ్వానించినందుకు నరేంద్ర సంస్థ కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఏదేశమేగినా.. తెలుగు జాతి మనది నిండుగ వెలుగుజాతి మనది అని ప్రగతి పథంలో సాగాలని.. మాతృభూమి అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.



# లింగాకార బుట్టలతో గులాబీ రంగు పురుగుల నిర్మూలన

సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : పత్తిపంటలో గులాబి రంగు పురుగు ఉనికిని గమనించటానికి ఎకరానికి 4 నుండి 8 లింగాకర్షక బుట్టలు అమర్చి వాటిని నిర్మూలించవచ్చని పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఐ మురళి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొమెరపూడి గ్రామంలో జరిగిన పొలంబడి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాకార బుట్టలలో వరసుగా 3 రోజులు 8 తల్లి రెక్కల పురుగులు గమనించి నట్లయితే వెంటనే సస్య రక్షణచర్యలు చేపట్టాలన్నారు. రైతులు భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వాడుకోవాలని సూచించారు.లాం ఫాం శాస్త్రవేత్త ఎమ్ వెంకట రాములు మాట్లాడుతూ లాం ఫాం శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులు ఫాస్పరస్ సాల్యూబులైజింగ్ బ్యాక్టీరియా అయిన




జీవన ఎరువులు వాడినట్లయితే భూమిలో అలభ్య స్థితిలో ఉన్న ఫాస్పరస్ ఎరువును లభ్య స్థితిలోకి తీసుకు వస్తుంది. జీవన ఎరువులు వాడుకొని రసాయనిక ఎరువుల వాడకం తగ్గించుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అదికారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు వారు సాగు చేస్తున్నటు వంటి ప్రతి పంటను ఈ- పంట ఆప్ ద్వారా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

**గోళ్లపాడులో జరిగిన పొలంబడి**

ముప్పాళ్ళ మండలం గోళ్లపాడు గ్రామంలో పొలంబడి కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి ఐ మురళి తోపాటు వనరుల కేంద్రం అధికారి ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రతి

**"పొలం పిలుస్తుంది"లో జిల్లా వ్యవసాయ అధికారి ఐ. మురళి**

మంగళ, భుధ వారాలలో వ్యవసాయ. అనుభంధ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు ప్రజాప్రతినిధులు మరియు రైతులు పొల్గొని పంటల సాగుపై మరియు వివిధ శాఖల పథకాలపై అవగాహన కల్పించటం, క్షేత్ర సమస్యలు కు తక్షణ పరిహరము చూపించటం గురించి వివరిస్తా మన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త వెంకట రాములు ప్రత్తి, మొక్కజొన్న, మరియువరి పంటలలో తీసుకో వలసిన సమగ్ర, పోషణ సస్య రక్షణ యాజమాన్రము పై, అమలు అవుతున్న వివిధ పధ కాలు 'వివరించి' రైయలు ఉపయోగించు కోవాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి అరుణ తదితరులు ఉన్నారు.

# దొంగ యాత్రలు కాదు.. క్షమాపణ చెప్పాలి : ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ, మేజర్ న్యూస్ : దొంగ యాత్రలు, ఆలయ సందర్శనలు చేస్తే చేసిన పాపాలు పోవనీ, సాక్షాత్తు కలియుగ వైకుంఠ స్వామికి ద్రోహం చేసిన జగన్ రెడ్డి ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ రెడ్డి పాలనలో తిరుమల ఆలయంలో చేయకూడని అపచారాలన్నీ చేశారని, సంప్రదాయాలను మంటగలిపి కోట్లాది భక్తులు ఎంత పవిత్రంగా భావించే తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ చేసే పెద్ద నేరానికి పాల్పడ్డారన్నారు. దేవుడంటే నమ్మకం లేని నాస్తికుడు జగన్మోహన్ రెడ్డి అని ఇలాంటి వ్యక్తులను ప్రజలు క్షమించరన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో



అన్యతస్తులను, దొంగలను పెట్టారని విమర్శించారు. ఐదేళ్లు వైసిపి ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని తిరుమలలో దోపిడీ చేశారని ఎద్దేవా చేశారు. కేవలం జగన్ రెడ్డి అవినీతి స్వార్థం కోసం భక్తుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. జగన్, అతని దొంగల ముఠా చేసిన పాపాలకు ఎప్పటికే తిరుమలలో ఒకసారి సంప్రోక్షణ జరిగిందని, మరల జగన్ అక్కడికి వెళితే మరోసారి సంప్రోక్షణ చేయాల్సి వస్తుందని అన్నారు.

**6 కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన బొల్లా..**

వినుకొండ కొండ చుట్టూ గిరి ప్రదర్శన రోడ్ అంటూ నాడు బొల్లా బ్రహ్మనాయుడు 6 కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఆరోపించారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండ చుట్టూ భూములు కొని వాటికి విలువ పెంచి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునేందుకు బ్రహ్మ నాయుడు మునిసిపల్ సాధారణ నిధుల నుండి ఆరు కోట్లు ఖర్చు చేసి పుర ప్రజలకు అన్యాయం చేశారన్నారు. పట్టణ ప్రజల నుండి ఇంటి పన్ను, నీటి పన్ను, వివిధ పన్నుల రూపంలో మున్సిపాలిటీకి జమైన నిధులను ప్రజల మౌలిక వస్తువులకు ఉపయోగించాల్సి ఉండగా వార్డుల్లో అభివృద్ధిని పక్కనపెట్టి ఆ నిధులతో గిరి ప్రదర్శన రోడ్డు వేయించారని మునిసిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి ప్రభుత్వ అధికార కార్యక్రమ సభలో బహిరంగంగా వాపోయినట్టు తెలిపారు. నాడు జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేయిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఘాట్ రోడ్డు, కొండపై ఆలయ నిర్మాణానికి సీఎం చంద్రబాబు నాయుడు నిధులు కేటాయించినట్లు తెలిపారు. షాదీ ఖానాకు మూడున్నర కోటి, టిటిడి కళ్యాణమండ పనికి మూడు కోట్లు, రోడ్డు డ్రైనేజీ నిర్మాణాలకు నియోజకవర్గంలో ఉపాధి హామీ పథకం ద్వారా పది కోట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు పివి సురేష్ బాబు, పూర్ణ, మురళి తదితరులు ఉన్నారు.

# సనాతన ధర్మపరిరక్షణకు ఐక్యంగా కదులుదాం

చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : సనాతన ధర్మ పరిరక్షణకు ఐక్యంగా కదులుదామని, జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా జనసేన పార్టీ 4 రోజుల పాటు ధార్మిక కార్యక్రమాలను నిర్వహించనుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి వెల్లడించారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ తిరుమల లడ్డూ వివాదం నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారని, , మొత్తం 11 రోజుల పాటు ఈ ప్రాయశ్చిత్త దీక్షను కొనసాగించనున్నారని పేర్కొన్నారు. పవన్‌కళ్యాణ్ దీక్షకు మద్దతుగా జనసేన పార్టీ నేతలు ఒక్కటై నిలవాలని, జనసేనపార్టీ పిలుపు అనుసరించి ఈ నెల 30న దీపారాధన, అక్టోబర్ ఒకటో తేదీన 'ఓం నమో నారాయణాయ' మంత్ర పఠనం, 2వ తేదీన నగర సంకీర్తన, 3వ తేదీన ఆలయాల్లో భజన



కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమాలను పార్టీ నాయకులు, వీర మహిళలు, జన సైనికులు ముందుండి నడిపిస్తూ సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్కరినీ భాగస్వాముల్ని చేయాలన్నారు.

**ధర్మ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత...**

సనాతన ధర్మం, సంస్కృతీ సంప్రదాయాలను కొందరు వక్రీకరిస్తున్నారని, హిందూ సమాజమంతా సంఘటితంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

జాతీయ భావాలు, వ్యక్తిత్వం ఉన్న పాలకులతోనే దేశం, రాష్ట్రం పురోగమిస్తుందని తెలిపారు.సనాతన ధర్మాన్ని తెలుసుకుని, ఆచరించి, స్ఫూర్తిని పొంది ధర్మం మీద జరుగుతున్న దాడిని తిప్పికొట్టాలన్నారు. ఐక్యంగా ఉంటేనే హిందూ ధర్మం నాలుగు కాలాలపాటు మనుగడ సాగిస్తుందని స్పష్టం చేశారు. ధర్మానికి వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టడానికి ప్రజలు జాగ్రత్తం కావాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. అనైక్యత, నిర్లిప్తత కారణంగానే హిందూ సమాజం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్కరు ధర్మ పరిరక్షణకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ దిశగానే సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని పిలుపు నిచ్చారని, ప్రాయశ్చిత్త దీక్షను కొనసాగిస్తున్నారని వెల్లడించారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే 'పొలం పిలుస్తుంది'



ఈపూరు, మేజర్ న్యూస్ : రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చి ప్రతి రైతుకుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి ఆర్ రామారావు అన్నారు.మండలంలోని చిట్టాపురం, గోపురుపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పొలాలను పరిశీలించి, రైతులకు సూచనలు చేసి గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ సభలలో ప్రతి గ్రామంలోనూ రైతులు తైవాన్ స్ప్రే, ట్రాక్టర్ లు, ట్రాక్టర్ పనిముట్లు అడగటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో చిట్టాపురం గ్రామ సర్పంచ్ వి.రాఘవయ్య, ఎన్. గోవిందరాజులు, గోపు మన్నయ్య, వ్యవసాయ సిబ్బంది తిరుమల, వెటర్నరీ అసిస్టెంట్ సాంబశివరావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయండి : శ్రీకృష్ణదేవరాయులు



మాచవరం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత ఈ సేవ, మహాకూటమి వంద రోజులు పాలన, స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమాల్ని పంచా యతీ కార్యదర్శులు, విజయవంతం చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకృష్ణదేవరాయులు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి శ్రీనివాసరావు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ శ్రీకృష్ణదేవరాయులు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు స్వచ్ఛత హీట్ సేవా కార్యక్రమాల్లో గ్రామాల్లో పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకునే విధంగా, గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం అక్టోబర్ 2 వరకు కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన అన్నారు. మహాకూటమి వందరోజుల పాలన గురించి గ్రామాల్లో జరుగుతున్న వందరోజుల పాలన గురించి వివరిస్తూ, ఇంటింటికి స్టిక్కరింగ్ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు పాల్గొనాలని, సచివాలయ సిబ్బందితో విజయవంతం చేయాలన్నారు. ఈ ఈ సమావేశంలో సూపరిండెంట్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియర్స్ తో కూడిన జీవోను వెంటనే విడుదల చేయాలి



వినుకొండ మేజర్ న్యూస్: రూటు ఆప్టిమేషన్ రద్దు చేయాలని, పని భద్రత కల్పిం చాలని, ప్రతి నెల పదో తేదీ లోపు నెల బిల్లులు చెల్లించాలని తదితర డిమాండ్లతో ఏఐటీయూసీ సివిల్ సప్లయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ ఆందోళనలకు పిలుపునివ్వడం జరిగింది. ఆందోళనలో భాగంగా మొదటిరోజు బుధవారంగుంటూరు ఎం ఎల్ ఎస్ పాయింట్లో నల్ల రిబ్బెనలతో కళ్ళగంతలు కట్టుకొని నిరసన తెలియజేయటం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి రావుల అంజిబాబు, ముఠామేస్త్రి కోట్ల మరియదాసు, దానం, కాంతారావు, వినుకొండ డేవిడ్, సురేష్, జాన్ బాబు, బుజ్జి, కిరణ్, మరియబాబు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో పొలం పిలుస్తుంది

మాచవరం, మేజర్ న్యూస్ : మాచవరం మండలం లోని కొత్తగణేశునిపాడు మరియు మల్లవోలు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి కె రామమ్మ మాట్లాడుతూ పత్తి పంట కాలంలో వేప నూనెను 2 సార్లు ఇతర మందులతో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. పత్తి పంటలో పోషకాల లోపం ఉండటం వలన ఫార్ములా 4 ను పిచికారి చేయవలెనని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు బి.సతీష్ మరియు డి.ప్రభాకర్ గ్రామ నాయకులు సిహెచ్. బిక్షమయ్య, సర్పంచ్ లు పల్లా నరేంద్ర బాబు, పొందుర్తి నరసింహ రావు,రైతులు పాల్గొనడం జరిగింది.

## ఎంపీడీవో విలియమ్స్‌ను సన్మానించిన వెలుగు సిబ్బంది

సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : బదిలీపై ముప్పాళ్ల వచ్చిన ఎంపీడీఓ విలియమ్స్ ను వెలుగు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో పి జె విలియమ్స్ ను ఘనంగా సన్మానించి, సత్కరించి.. అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం బాలస్వామి, సీసీలు , వీవోఏలు, ఇతర సిబ్బంది ఉన్నారు.

## అభివృద్ధికి సహకరించాలి : ఎంపీపీ మీరయ్య

పెదకూరపాడు, మేజర్ న్యూస్ : మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరిం చాలని పెదకూరపాడు ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య కోరారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీడీవో రామకృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి పదంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తహసిల్దారు దానియేలు మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ నిరుల అధ్యాపకులకు విప్రో ధ్రువీకృత శిక్షకులుగా గుర్తింపు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకులు గా పనిచేస్తున్న పి. శిల్ప చైతన్య, డాక్టర్ వి.సుజాత మరియు కె. చంద్రకళ లను విప్రో సంస్థ తమ తరపున జావా ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ మరియు క్లౌడ్ కంప్యూటింగ్ లో ధ్రువీకృత శిక్షకులు గా గుర్తించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాధిక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే అదే సంస్థ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ పై నిర్వహించిన టాలెంట్ నెక్స్ ట్ అనే పోటీ లో పాల్గొని వారు ముగ్గురూ అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సర్టిఫైడ్ ఫాకల్టీ గా 5 వ స్థానం చేజిక్కించుకున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఐ బి ఎమ్ వంటి సంస్థలలో పి. శిల్ప చైతన్య మరియు చంద్రకళ డేటా ఎనలిటిక్స్ అనే అంశం లో ధ్రువీకృత సాధించటం తమకు గర్వం గా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పి. శిల్ప చైతన్య, చంద్రకళ మరియు డాక్టర్ వి. సుజాత కు ప్రిన్సిపల్ రాధికతో పాటుగా కళాశాల యాజమాన్యం, సహోధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## ఇంటిలిజెన్స్ డిఎస్పీగా సుధాకర్ బాబు



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు రేంజ్ ఐజి ఆఫీసులో సిఐగా విధులు నిర్వహిస్తున్న కొసన సుధాకర్ బాబు డీఎస్పీగా పదోన్నతి పొందారు. ఇటీవల జరిగిన బదిలీలల్లో గుంటూరు ఇంటెలిజెన్స్ డిఎస్పీగా బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాదపూర్వకం గా గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ను కలిసి పుష్పగుచ్చం అందించారు.

## శివాలయంలో అన్ని ఆర్జీత సేవలు రద్దు

**పెదకాకాని మేజర్ న్యూస్:** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము నందు ఈనెల 29 ఆదివారంనుండి అక్టోబర్ 1 మంగళవారం వరకు జరగు పవిత్రోత్సవముల సందర్భముగా దేవస్థానం నందు శ్రీ స్వామి, అమ్మవార్లకు జరుగు ఆర్జిత సేవలు అన్నియు, రాహుకేతు పూజలు, నవగ్రహపూజలు, రుద్ర, చండీ హెూమములు, అభిషేకములు, కుంకుమార్చనలు, శాంతి కళ్యాణములు అన్ని సేవలు నిలుపుదల చేసినట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. తిరిగి అక్టోబర్ 2 బుధవారం అమావాస్య సందర్భముగా ఉదయం గం. 6:00 నుండి రాహుకేతు పూజలు, శ్రీ స్వామి, అమ్మవార్లకు నిత్య కైంకర్యములు అన్ని ఆర్జీత సేవలు యథావిధిగా భక్తులకు అందుబాటులో ఉండునని తెలిపారు. కావున భక్తులు సదరు విషయము గ్రహించి దేవస్థాన అధికారులకు సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేయటమైనది. దేవస్థానము నందు వాహనపూజలు, అన్నప్రాసనలు చేసుకొను అవకాశం ఉన్నదని తెలిపారు.

## విజనరీ ఉన్న నాయకుడు చంద్రబాబు

### గుంటూరు తూర్పు.ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం మొదటి మూడు అగ్రగామి దేశాలలో ఒకటి గా 2047 సంవత్సరం నాటికి ఉండాలని ఆలోచన చేస్తున్న ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గారు ప్రపంచంలోనే విజనరి ఉన్న నాయకుడని ఎమ్మెల్యే మొహమ్మద్ నశీర్ గారు అన్నారు.ఈరోజు గుంటూరు తూర్పు నియోజకవర్గం లో పలు వార్డులలో స్వర్ణాంధ్ర 2047 వార్డు సభలలో ముఖ్యఅతిథిగా మొహమ్మద్ నసీర్ గారు పాల్గొని భారతదేశానికి స్వాతంత్రం వచ్చి100 సంవత్సరాలు 2047 లో పూర్తి అవుతాయని అప్పటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్ణాంధ్రగా మారాలంటే అవసరమైన దీర్ఘ కాలిక, మధ్య కాలిక ప్రణాళికలను రూపొందించుకోవాలని దానికి అవసరమైన గ్రామ మరియు వార్డు సభలను ఈరోజు నిర్వహించారు అని మొహమ్మద్ నసీర్ అన్నారు. పేదరిక రహిత రాష్టంగా, సామాజిక సమగ్రాభివృద్ధి మరియు వాతావరణ సమతుల్యం ను పాటిస్తూ అభివృద్ధి ప్రక్రియలో ప్రతి ఒక్కరిని క్రియాశీల భాగస్వామ్యులుగా ఉండాలనిఎమ్మెల్యే నసీర్ గారు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ ను పాలు పంచుకోవాలని ఎమ్మెల్యే నసీర్ గారు అన్నారు.

## డాక్టర్ భార్గవిని అభినందించిన సూపరింటెండెంట్



**గుంటూరు (మెడికల్):** విజయవాడ ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాలలో నిర్వహించిన చర్మ వ్యాధుల జోనల్ సీ యం ఈ లో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి చర్మ వ్యాధుల డాక్టర్ భార్గవి రెండో బహుమతిని గెలుచుకున్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను సూపరింటెండెంట్ అభినందించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ టి ఎస్ మోహనరావు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, హనుమాన్ నాయక్ పాల్గొన్నారు.

## కళ్ళంలో కోడింగ్ ఛాలెంజ్ పోటలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు శివారు చౌడవరం కళ్ళం హరనాధరెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు ఈనెల 24, 25 తేదీల్లో 2 రోజుల కోడింగ్ ఛాలెంజ్ పోటీలు కోడ్ స్ప్రింట్ 1.0 2024 పేరుతో ఇంజనీరింగ్ ద్వితీయ, తృతీయ & ఆఖరి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించారు. ఈ కోడింగ్ ఛాలెంజ్ పోటీలు కు 400 మందికి పైగా బీటెక్ & ఎం.సి.ఎ విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి రోజు నిర్వహించిన కోడ్ ఇగ్నైట్ విభాగంలో 240 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 2 వ రోజున కోడింగ్ క్లాష్ విభాగంలో కి అర్హత పొంది 120 మంది విద్యార్థులు తదుపరి ఫైనల్ ఫ్రంటియర్ విభాగంలో పాల్గొని ఆఖరిగా 3 టీం సభ్యులు అయిన 9 మంది విద్యార్థులు ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులను సాధించారనీ కళాశాల డైరెక్టర్!! ఎమ్ ఉమాశంకర రెడ్డి తెలిపారు. ఈ కోడింగ్ ఛాలెంజ్ పోటీలు కు మా కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనటం కాకుండా భవిష్యత్తులో గుంటూరు జిల్లాలో నెలకొన్న వివిధ ఇంజనీరింగ్ కళాశాలలను కూడా ఆహ్వానించి కోడింగ్ ఛాలెంజ్ పోటీలు ను నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డా బి యస్ బి రెడ్డి పేర్కొన్నారు. ఈ కోడింగ్ ఛాలెంజ్ పోటీలు ను ప్రముఖ కోడింగ్ ప్లాట్ ఫాం కోడ్ తంత్ర వారు నిర్వంచారని ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ సెల్ అధ్యక్షుడు డా!!శివ రామకృష్ణ తెలిపారు. ఈ కోడింగ్ ఛాలెంజ్ పోటీలు కు కన్వీనర్ లుగా డా!! డాక్టర్ పి ఎల్ మాధవ రావు, డా! బి శ్రీకాంత్, డా!! బి బిందు మాధవి మరియు డా!! కె హరికృష్ణ లు వ్యవహరించారు. ఈ కోడింగ్ ఛాలెంజ్ పోటీలు ను కళాశాల ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ సెల్ విభాగం మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఇంజనీరింగ్ విభాగం అధిపతులు పాల్గొని తమ అభినందలను తెలియచేశారు.

# పరిపాలనలో ప్రజలను భాగస్వామ్యం చేసిన ఘనత చంద్రబాబు దే

### గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయని విధముగా ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర అభివృద్ధికి సలహాలు,సూచనలు పొందుతున్నదని ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. బుధవారం గుంటూరు 42 వ డివిజన్ ఆంజనేయ నగర్ 1వ లైన్ నందు కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇదిబిమంచి ప్రభుత్వం, స్వర్ణాంధ్రఏ2047 కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిధిగా హాజరయ్యి , ఇంటింటికి తిరిగి ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం,అభివృద్ధి గురించి వివరించి, స్థానిక సమస్యల గురించి ప్రజలతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఏపీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని కోరుతూ ఓ కొత్త కార్యక్రమం చేపట్టిందని,స్వర్ణాంధ్రఏ2047 పేరుతో ఓ సర్వే చేపట్టింది. మీ విజన్ – మా మిషన్.. కలసికట్టుగా ఆంధ్రప్రదేశ్ ని పునర్నిర్మిద్దామంటూ ప్రజల నుంచి సలహాలు సూచనలను ఆహ్వానిస్తోందన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిద్దడంతో పాటు 43 వేల డాలర్లకు పైగా తలసరి ఆదాయంతో కూడిన 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ విజన్ డాక్యుమెంట్ ను రూపొందిస్తున్నారని విజన్ ఉన్న నాయకుడు అనేందుకు విజన్ – 2020 ఏ సాక్ష్యమని ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. గాదె వెంకటేశ్వరావు,బోనబోయిన శ్రీనివాస్ యాదవ్,వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్,మద్దిరాల మ్యాని,లంకా ఉదయ్ కుమార్,పాకలపాటి శ్రీకాంత్,మానుకొండ శివప్రసాద్,ముత్తినేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివిఐటి అధ్యాపకునికి డాక్టరేట్ ప్రదానం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన పచ్చల నాగబాబు “ మాల్వేర్ అనాలసిస్ పై చేసిన పరిశోధనల కుగాను తమిళనాడులోని అన్నామలై విశ్వ విద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందినట్లు కళాశాల చైర్మన్ శ్రీ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. వివిఐటి కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగబాబు కంప్యూటర్ మాల్వేర్ లను గుర్తించి అధ్యయనం, విశ్లేషణ అనంతరం సైబర్ దాడులను ముందుగా గుర్తించేవిధంగా చేసిన పరిశోధనా పత్రాలను ప్రొఫెసర్ డాఎం ఎస్.జే లక్ష్మి పర్యవేక్షణలో అందించడం ద్వారా ఈ డాక్టరేట్ పొందినట్లుగా తెలిపారు. అనంతరం నాగబాబు ను చైర్మన్ శ్రీ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, ప్రిన్సిపల్ డా. వై. మల్లికార్జున రెడ్డి, డీన్ అఫ్ అకడమిక్ డా. కె.గిరిబాబు, ఐటి విభాగాధిపతి డా.ఎ. కళావతి అభినందించారు.

## కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయండి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని బుధవారంసిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో టెండర్ కార్మికులకు మార్చి నెలలో టెండర్ ముగిసి ఆరు నెలలు గడుస్తున్న నేటికీ టెండర్ ప్రతిపాదనలు పంపించలేదని సభ్యులు నూనె యూనిఫామ్ గ్లౌజులు మాస్కులు ఇవ్వట్లేదని తక్షణమే పెండింగ్ బకాయిలు చెల్లించాలని టెండర్ ప్రతిపాదన లు పంపి ఆర్డర్ కాపీ ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కనీస వేతనం ఇవ్వాలని మాస్కులు గ్లౌజులు యూనిఫామ్ సబ్బులు నూనె ఇవ్వాలని ఈనెల 30వ తేదీన గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి ఆదిలక్ష్మి పాలిపోగు సుజాత కే రాజకుమారి వరికుంట భూలక్ష్మి వై కోటేశ్వరి పి మరియమ్మ ఆర్ అనిత తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించాలి.. శ్రీనివాసరావు




**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** కౌలు రైతు సంఘం, రైతు సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం స్థానిక ఫిరంగిపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతు సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న కౌలు రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు అయిందని ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద రూ. 20 వేల రూపాయలను తక్షణమే రైతులకు ఇవ్వాలని అన్నారు. వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని కోరారు. సిఐటియు మండల కార్యదర్శి మస్తాన్ వలి , తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ కవి శ్రీనివాసరెడ్డికి 'మహానుభావ'సాహితి పురస్కారం



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** ప్రముఖ కవి మెట్టు శ్రీనివాసరెడ్డికి చిలకలూరిపేట కు చెందిన జయ జయ సాయి ట్రస్టు వారు శ్రీ షిర్డీ సాయినాథుని 189వ జయంతిని పురస్కరించుకుని ఈనెల 28న మహానుభావ సాహితీ సేవ పురస్కారం తో సత్కరించనున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పురస్కారం 2024 సంవత్సరమునకు గాను సాహిత్య రంగంలో కృషి చేసిన వారికి ఇస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు పూసపాటి బాలాజీ తెలిపారు.ఈమేరకు బాలాజీ నుండి శ్రీనివాసరెడ్డి ఆహ్వానం అందుకున్నారు.సాహిత్యం సమాజహితం అని రాశి కన్నా వాసి మిన్న అని నమ్మే శ్రీనివాసరెడ్డి ప్రస్తుతం చేబ్రోలుకు చెందిన కొండవీటి కమిటీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.సామాజీక సాహితీ సేవకునిగా పేరున్న శ్రీనివాసరెడ్డి కి ఈ ఏడాది చిత్తూరు కు చెందిన “అన్నమయ్య సాహితీ పురస్కారం”, తెలుగు సాహితీ వనము వారిచే “ఉత్తమ సాహితీ పురస్కారం” గతంలో కూడా అనేక సాహితీ పురస్కారాలు సన్మానాలు అందుకున్నారు.

## వినాయక నిమజ్జన కార్యక్రమాలు విజయవంతం: ఎస్పీ



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లాలో వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాల వద్ద, వినాయక స్వామి శోభయాత్ర, నిమజ్జనం కార్యక్రమాలు విజయవంతం చేయడం పట్ల జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని అభినందించారు. వినాయక చవితి వేడుకల కు అన్ని వర్గాల ప్రజలు, మీడియా ప్రతినిధులు బాగా సహకరించారని అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ... వేడుకలలో పనిచేసిన జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి, మరియు అన్ని శాఖల అధికారులకు జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. వినాయక చవతి వేడుకలు ప్రారంభం నుండి నిమజ్జనం వరకు జిల్లాలో పోలీస్ అధికారులు, సిబ్బంది విరామం లేకుండా రాత్రింబవళ్లు పనిచేసి ఎక్కడ ఎలాంటి సంఘటనలో తలెత్తకుండా విధులు నిర్వర్తించారని చెప్పారు. ఈ వేడుకల్లో బాగా పనిచేసిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి రివార్డులు కూడా అందజేస్తామని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఆదే విధంగా రానున్న దసరా పండుగను ఇదే స్పూర్తితో పోలీసులు విధులు నిర్వహించి బాగా పని చేయాలని ఎస్పీ కోరారు.